# మూడోముద్రణ

కన్నెగంటి చంద్ర

కథలు



Blank

## కన్నెగంటి చంద్ర

1960 మార్చి 1న గుంటూరు జిల్లా సొపాడులో జన్మించి, వరంగల్ ఆర్.ఇ.సి.లో ఇంజనీరింగ్ విద్య నభ్యసించి, అనంతరం అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ అయోవా, అయోవా సిటీలో ఎం.ఎస్. చేశారు. అప్పట్నుంచి అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తున్నారు. కాలేజీ రోజుల్నుంచే కథలు, కవిత్వం రాయడం మొదలుపెట్టారు. ఒక కవితల సంపుటి ***వాన వెలిసిన సాయంత్రం*** ప్రచురించారు. *ఆటా*, *తానా* సంస్థల సావెనీర్లకు సంపాదకత్వం వహించారు. కొంత కాలం *తానా*పత్రిక సంపాదకులుగా ఉన్నారు. గతంలో టెక్సస్ తెలుగు అసోసియేషన్ (టాన్‌టెక్స్) అధ్యక్షులు. భార్య మంజులత, కొడుకు విరించిలతో టెక్సస్‌లోని డాలస్‌లో నివాసం.

గత ముప్ఫై రెండేళ్ళుగా ఈ కథలు వివిధ పత్రికల్లో ప్రచురించబడ్డాయి.

కథలు

# మూడోముద్రణ

కన్నెగంటి చంద్ర



విరించి క్రియేషన్స్, హైదరాబాద్



**MOODOMUDRANA**
*collection of stort stories*
**Kanneganti Chandra**

First Edition: January 2012.

*Publication*
**Virinchi Creations**
AG-2, Mathrusri Apts., Hyderguda,
Hyderabad - 500 029.

*Sole Distribution*
**Navodaya Publishing House**
Eluru Road, Vijayawada-520 002. Ph: 91-866-2573 500
email: vijwbooklink@sancharnet.in

e book: **www.kinige.com**

*Illustrations:* **Raju**

*Composing, Layout & Cover Design*
**Akshara Creators**
AG-2, 'A' Block, Mathrusri Apts., Hyderguda
Hyderabad - 500 029. Ph.: 23244088.

*Printed at*
**Charita Impressions**,
Azamabad Industrial Area, Hyderabad. Ph.: 27678411

**₹ 60.**

అన్నిటికీ

*మంజుకి...*

# కృతజ్ఞతలు

*ఈ కథలు ప్రచురించి ప్రోత్సహించిన పత్రికల సంపాదకులకూ...*

*వెంటపడి కథలు రాయించిన మిత్రులూ, ఈమాట సంపాదకులూ కె.వి.ఎస్.రామారావు, వేలూరి వెంకటేశ్వరరావు, కొలిచాల సురేశ్, మాచవరం మాధవ్‌లకూ...*

*అన్నీ తానై నా కథలు ఈ పుస్తకరూపం దాల్చేందుకు కారకుడయిన ఆత్మీయుడు వాసిరెడ్డి నవీన్‌కూ...*

*వెంటపడి రాయించడమే కాకుండా ప్రోత్సాహాన్నీ, ఈ పుస్తక ప్రచురణలో విలువయిన సలహాల్నీ, ఇప్పుడు ముందుమాటను కూడా అందించిన సోదరతుల్యుడు జంపాల చౌదరికీ...*

*పుస్తకాన్ని ఇంత అందంగా తయారుచేసిన పొన్నపల్లి సీతకూ...*

*కథలకు తక్కువ వ్యవధిలో బొమ్మలు వేసిన ఆర్టిస్ట్ రాజుకీ...*

# మూడోముద్రణ లో...


| | | | |
|---|---|---|---|
| 1. | బతుకు | ... | 13 |
| 2. | సిగ్గు కథ | ... | 19 |
| 3. | విచిత్రం | ... | 27 |
| 4. | బహుశా ఇంకో నిజం | ... | 35 |
| 5. | ఒక వేసవి | ... | 45 |
| 6. | మూడోముద్రణ | ... | 53 |
| 7. | చిహ్నం | ... | 59 |
| 8. | చిట్టచివరిది | ... | 67 |
| 9. | మా అమ్మగదే! | ... | 75 |
| 10. | ఒక నేను, కొన్ని నువ్వులు | ... | 85 |
| 11. | సత్యం | ... | 91 |
| 12. | మచ్చ | ... | 99 |
| 13. | ఏంలేదు | ... | 105 |
| 14. | ఒక్కడినై | ... | 113 |
| 15. | మాయం | ... | 119 |
| 16. | పాప | ... | 127 |
| 17. | మధ్యవ్యవధిలో నీడలు | ... | 135 |
| 18. | అవతలి గట్టు | ... | 143 |
| 19. | బొమ్మా బొరుసు | ... | 155 |
| 20. | నేను నిన్ను ప్రేమిస్తున్నాను | ... | 165 |
| 21. | కలకీ కలకీ మధ్య | ... | 169 |
| 22. | కథ కథ | ... | 177 |

# మిత్రవాక్యం

## జంపాల చౌదరి

'ఎత్తుగా ఎదిగినవాడి భుజం తట్టటం కష్టం,' అంటూ ఒక కథను కన్నెగంటి చంద్ర ముగించడం నాకు గుర్తు. అయినా, స్నేహితుడి భుజం తట్టడం, అది అందకపోతే వీపైనా తట్టడం, మిత్రులకు ఉండే హక్కు. ఆ హక్కుతోనే ఈ మాటలు చెబుతున్నాను.

కన్నెగంటి చంద్ర నాకు చిరకాలంగా మిత్రుడు. అభిరుచుల్ని పంచుకునే స్నేహితులు ఎక్కువగా లేని రోజుల్లో ఎడారిలో ఒయాసిస్సులా తెలుగు ఇంటర్నెట్ వేదిక soc.culture.indian.telugu కనిపించింది. ఇంటర్నెట్ తొలిరోజుల్లో తెలుగువారికి అందుబాటులో ఉన్న ఒకేఒక్క వేదిక అది. 1994 జనవరిలో, ఆ అద్భుత ప్రపంచంలో విప్పార్చిన కళ్ళతో అడుగుపెట్టాను. 35,000 మంది పైగా తెలుగువారు ప్రపంచం అన్ని మూలల నుండీ పాల్గొనే వారు. సినిమా, సాహిత్యం, సంగీతం, రాజకీయాలు, సమస్త విషయాలూ వాడిగా వేడిగా చర్చించుకొనేవారు; అచ్చమైన తెలుగువారిలా అరుచుకొంటూ, పోట్లాడుకొంటూ (కొండొకచో అచ్చమైన సంస్కృతం మాట్లాడుతూ కూడా) ఉండేవారు. అంత గడబిడలోనూ, స్పష్టంగా గుర్తుపట్టగల, వినవలసిన గొంతుకలు కొన్ని ఉండేవి. వాటిలో కన్నెగంటి చంద్ర గొంతు ఒకటి. అప్పుడు మొదలైంది మా స్నేహం.

కన్నెగంటి చంద్ర నాకు ముందు కవిగా పరిచయం. ఆ తరువాత తెలిసింది అతను చెందూ అన్న పేరుతో కథలు వ్రాసేవాడని. అతని కథలు ప్రచురిత మవటం మొదలు పెట్టేటప్పటికి, నేను అమెరికా వచ్చేశాను. ఇప్పట్లా, ఆ రోజుల్లో పత్రికలు అందుబాటులో లేనందువల్ల అతని కథలు అప్పటిదాకా నేను చదవలేదు. నేను కొద్దిగా బలవంతం చేయగా, రెండు కథలు మాత్రమే తన వద్ద ఉన్నాయని- సిగ్గు, అవతలి గట్టు- చూపించాడు. సరళంగా ఉన్న అతని శైలి, కథానిర్మాణం పట్ల అతను చూపించిన శ్రద్ధ, వస్తువును

ఆకర్షణీయంగా, ఆలోచనాత్మకంగా మలచటంలో చూపిన పరిణతి నన్ను ఆకట్టుకున్నాయి. సిగ్గు కథని *తానాపత్రిక*లో ప్రచురించినప్పుడు పాఠకుల నుండి విశేష స్పందన వచ్చింది. నేను సంపాదకత్వం వహించిన *తానాపత్రిక*, తెలుగునాడి పత్రికలలోనూ, సావెనీర్లలోనూ అతనితో కథలూ, కవితలూ- ఒకోసారి మొహమాటపెట్టో, బలవంతం చేసో- రాయించుకొనేవాణ్ణి.

కన్నెగంటి చంద్ర ఈ తరం తెలుగు కథకుల్లో ప్రశస్థమైన స్థానంలో ఉండ వలసిన వాడని నా నమ్మకం. అయితే అతను రచయితగా అమెరికా బయట తెలుగువారికి పెద్దగా తెలిసినవాడు కాదు. అమెరికా వచ్చిన తరువాత, కన్నెగంటి చంద్ర రచనలన్నీ అమెరికన్ తెలుగు పత్రికల్లోనే ప్రచురింప బడ్డాయి. చాలామంది అమెరికన్ తెలుగు రచయితల్లా తెలుగునాట పత్రికలలో ప్రచురణ కోసం అతను ప్రయత్నించినట్లు లేదు. బతుకు కథ మాత్రం *కథ 2001* సంకలనంలోకి ఎంపిక అయ్యింది. ఇన్నాళ్ళకి అతని కథలు ఈ సంకలనం ద్వారా తెలుగునాట అందుబాటులో రావడం ఆనందించవలసిన విషయం.

అప్పుడప్పుడూ కొంటె కథలూ, చిన్న కథలూ వ్రాసినా, చంద్ర ఏదీ ఆషామాషీగా వ్రాయడు. ఇంజనీర్ కావటంవల్లనేమో, ఏం వ్రాసినా వస్తుపరంగా దిట్టమైన పునాది ఉంటుంది. సృజనాత్మకమైన నమూనా, నిపుణమైన, పటిష్ఠమైన నిర్మాణం ఉంటాయి. నగిషీలు - అవసరమైనంత వరకే - పొదుపుగా ఉంటాయి. అనవసర ఆడంబరాలు సాధారణంగా కనిపించవు. భవన నిర్మాణం పూర్తయ్యాక మాయమైపోయే అర్కిటెక్టులానే, కథ వ్రాయటం పూర్తయ్యాక పాత్రలకూ, పాఠకులకూ మధ్య ఉండకుండా కథకుడు మాయమైపోతాడు. చాలా కథలు ఉత్తమ పురుషలోనే సాగినా, అన్ని పాత్రల పట్లా రచయిత నిర్మమకారంగా, నిర్వికారంగా ఉండటం అనే అరుదైన లక్షణం చంద్ర కథల్లో కనిపిస్తుంది.

అతని తొలికథల్లో ఒకటైన *విచిత్రం*లోనే ఈ లక్షణాలన్నీ చూడవచ్చు. కథ ఎత్తుగడ, ముగింపు యాదృచ్ఛికం కాదనీ, రచయిత బుద్ధిపూర్వకంగానే అలా కథను నిర్మించాడనీ స్పష్టమవుతుంది. ఒడిదుడుకులు లేకుండా సాఫీగా సాగిపోయే కథ చకచకా చదివింపజేస్తుంది. మూడు పాత్రలలోనూ, ఏ పాత్ర ప్రవర్తన పట్లా రచయిత జడ్జిమెంటల్‌గా ఉండడు. అలాగే *అవతలి గట్టు* కథలో ప్రతి ప్రకరణం మొదలు, చివర నిర్మాణం పట్ల చంద్రకు ఉన్న శ్రద్ధను స్పష్టం చేస్తాయి. తన తొలికథల్లోనే చంద్ర ఈ పరిణతి సాధించడం విశేషం.

చంద్ర విశిష్టత కథానిర్మాణానికే పరిమితంకాదు. నాలాగా మానసిక వైద్యుడు కాకపోయినా చంద్ర మానసిక శాస్త్రాన్నీ, మనుషుల ప్రవృత్తులనీ, మనుషుల మధ్య సంబంధాలని, వైరుధ్యాలని శ్రద్ధగా అధ్యయనం చేశాడని, సునిశితంగా పరిశీలిస్తున్నాడని అనిపిస్తుంది. చాలా కథల్లో ఉత్తమ పురుషలో కథ చెప్తున్న నాయకుడి అంతర్గత మథనం చైతన్య స్రవంతిని పోలిన శైలిలో ఉంటుంది. సాధారణ మానవుడి ఆలోచనల్లోనూ, ప్రవర్తనలోనూ ఉండే వైరుధ్యాలు చాలా కథలకి వస్తువులు. పరిణామాలు ఒకోసారి విషమంగానే ఉన్నా, అతని పాత్రల పోకడలు మనకు సహజంగానే కనిపిస్తాయి. ఉదాహరణకు మధ్య వ్యవధిలో నీడలు కథలో నాయకుడి ఆలోచనలకూ, ప్రవర్తనకూ ఉన్న వైరుధ్యంవల్ల కథ అనుకోని రీతిలో సాగినా రచయిత తన పాత్రల ప్రవర్తనను అసహజంగా నిర్దేశించినట్లు అనిపించదు.

చంద్ర మొదటి కథల్లో ఒకే రకమైన నిర్మాణ ధోరణి కనిపించినా, కాలక్రమేణా అతనిలో ప్రయోగాత్మక ధోరణి పెరిగింది. మ్యాజికల్ రియలిజం, సైన్స్ ఫిక్షన్, స్ట్రీమ్ ఆఫ్ కాన్షస్‌నెస్, నాన్-లీనియర్ నేరేషన్ వంటి ప్రక్రియల్లోనూ కథలు వ్రాశాడు. తెలుగులో వచ్చిన అతి తక్కువ మంచి సైన్స్ ఫిక్షన్ కథల్లో మచ్చ ఒకటి. వస్తువులానే కథనంలోనూ క్లిష్టత ఉన్నా, కథ చదవడం పూర్తయ్యేసరికి కథాంశం తీవ్రంగా ఆలోచింపచేస్తుంది. *ఒక నేను, ఏంలేదు* కథల్లో నాయికలు విస్మయకరమైన పాత్రలు.

చంద్రలో రచయిత అనుభవంతో పాటే ఎదుగుతున్నాడు. పాఠకుల పరిణతి పట్ల మంచి రచయితకు ఉండే నమ్మకం అతని కొత్త కథల్లో కనిపిస్తుంది. ప్రతి విషయాన్నీ వాచ్యంగా చెప్పనవసరం లేదనీ, కథను అర్థం చేసుకోవడం లో పాఠకుడికీ భాగం ఉందన్న స్పృహ ఈ కథల్లో చూడవచ్చు. వెదుకులాటను వేర్వేరు కోణాల్లో చిత్రిస్తూ చంద్ర ఈమధ్యే వ్రాసిన కథాత్రయం- మూడో ముద్రణ, చిహ్నం, చిట్టచివరిది కథల్లో ఈ పరిణతి స్పష్టంగా ప్రతిఫలిస్తుంది. పాప కథ వస్తుపరంగా, భాషపరంగా, శిల్పపరంగా అరుదైన కథ. గొప్ప కథల జాబితాలో చేర్చదగిన కథ.

అమెరికా తెలుగు జీవితాన్ని, సంబంధబాంధవ్యాలపై వలస జీవితం చూపు తున్న ప్రభావాల్ని తన కథల్లో నిజాయితీగా విశ్లేషిస్తున్న వారిలో కన్నెగంటి చంద్ర ప్రముఖుడు. అతి వ్యామోహం, అతి విమర్శ లేకుండా అవగాహన తో, సంయమనంతో, నిష్పాక్షికంగా చిత్రించటం చంద్ర ప్రత్యేకత. దైనందిన జీవితపు సంఘర్షణలలో సతమతమౌతున్న సమయంలో సెప్టెంబర్ 11

సంఘటనలు చూపిన ప్రభావాన్ని చిత్రించిన *బతుకు కథ* బహుప్రశంసలు పొందింది. మనుమలూ, మనుమరాళ్ళూ అమెరికాలోనూ, అమ్మమ్మలూ తాతలూ ఆంధ్రప్రదేశ్‌లోనూ ఉన్నప్పుడు వారి మధ్య అనుబంధాల్ని ఎంత నీరు పోసి బతికించగలమో హృద్యంగా చిత్రించిన కథ ఒక వేసవి. పిల్లల పెంపకం కోసం ఇతరులపై ఆధారపడుతున్న పరిస్థితిని వేరే దృక్కోణంలో చూపిన కథ మా అమ్మగదే. ఆర్థికమాంద్యం, ఒంటరితనం, సైబర్ జీవితం వంటి అమెరికన్ దినుసులు ఇతర కథలకు వస్తువులు.

సహజంగా కవి అయిన చంద్ర కథల్లో కవిత్వం కనిపించటంలో ఆశ్చర్యమేమీ లేదు. కానీ, ఒకోసారి కవితలే కథలు అయిపోవడమూ కద్దు. వ్యాసాల్ని కథలుగా చెలామణీ చేయడానికి ప్రయత్నించలేదు కానీ, కొన్ని కథలు కాని కథలూ వ్రాశాడు. ఆ కోవలోని *కథ కథ* ఈ సంపుటిలో ప్రత్యేకంగా చెప్పు కోవలసిన కథ. ఈమాట అంతర్జాల పత్రికలో కథల నాణ్యతను నేను విమ ర్శించిన మరు సంచికలో ఈ కథ రావటం కాకతాళీయమే అయి ఉండవచ్చు. ఈ *కథ కథ* మనకు చెప్తూ చంద్ర కథకుడిగా తన లక్ష్యాలను, కథ లక్షణాలను నిర్వచిస్తున్నాడు. ఔత్సాహిక కథకులు అధ్యయనం చేయవలసిన కథ ఇది.. కథల బహుపార్శ్వాలను, కథకు, పాఠకుడికి, రచయితకీ ఉండే సంబంధాలనీ వాచ్యంగానూ, సూచ్యంగానూ చర్చించే ఈ *కథ కథ*- కథపై మక్కువ ఉన్న వారందరినీ ఆలోచింపచేసే కథ.

ముప్పై ఏళ్ళు పైగా వ్రాస్తున్నా రాశిలో చంద్ర కథలు తక్కువే. ఈ సంపుటిలో ఉన్న 22 కథలే కాకుండా చంద్ర ఇతర కథలు కూడా కొన్ని వ్రాసినా, ఆ కథలన్నీ ఈ సంపుటిలో ఉంచి తీరాలి అనే లౌల్యానికి అతను లొంగక పోవడం అభినందించవలసిన విషయం. ఈ సంపుటి స్థాయిలో లేకపోయినా ఇందులో చేర్చనివి కూడా గుర్తుండే కథలేననటానికి తార్కాణం, వ్యాసం మొదట్లో నేను ఉదహరించిన వాక్యం ఉన్న కథ (ఎత్తు, మధురవాణి పత్రికలో ప్రచురించబడింది), ఈ సంపుటంలో లేకపోయినా, చదివి పదహారేళ్ళయినా నాకు గుర్తుండటం.

మంచి కథను అభిమానించే పాఠకులు ఈ కథలని అభిరుచితో ఆస్వాదించి ఆనందిస్తారని నా నమ్మకం. కన్నెగంటి చంద్ర ఇంతకన్నా మంచి కథలు వ్రాయాలనీ, పాఠకాదరణతో ఈ మూడోముద్రణ బహుముద్రణలు పొందాలనీ నా కోరిక.

*4 జనవరి 2012, దుగ్గిరాల*

*

నేను మిమ్మల్ని మోసం చేయబోవడం లేదు. చేసి మీ దృష్టిని ఆకట్టుకునే ఉద్దేశమే ఉంటే నా మొదటి వాక్యం చిమ్మచీకట్లోంచి ఒక స్త్రీ ఆర్తనాదం హృదయ విదారకంగా వినిపించింది అయి ఉండేది. నేనేమీ గొప్ప కథనూ కాను, మంచి కథనూ కాను. వొట్టి కథని. ఒక సాదాసీదా కథని. నిజమే, విభిన్నంగా ఉండాలనుకున్నాను. మీరనుకోవడం లేదా మీరో విభిన్నమైన, ప్రత్యేకమైన వ్యక్తి అని? నేనూ అంతే!

*

# 1

## ❖ బతుకు ❖





సెప్టెంబర్ 10.

పికప్ ట్రక్ గాడెవడో సిగ్నలేయకుండానే చటుక్కున లైను మారి బ్రేక్ కొట్టాడు.

తిక్కరేగింది వాసుకి. "యాడెమ్మ..." తిట్టుకున్నాడు తనూ బ్రేక్ పెడల్ గట్టిగా నొక్కుతూ. కోపమొచ్చినప్పుడు తను చిన్నప్పుడు నేర్చుకున్న తిట్లలోకి దిగిపోవడం మామూలయిందతనికి. కార్లో ఇంకెవళ్ళయినా ఉన్నప్పుడు ఇంగ్లీషులో తిట్టటం కూడా.

'ప్రతివాడూ ఫాస్ట్ లేన్‌లోనే వెళ్ళాలంటే ఎలా కుదురుతుంది? కళ్ళు మూసుకుని సూటిగా వచ్చేయటమే పక్కకి తిరిగి కూడా చూడకుండా. చంపాలనా, చావాలనా?' విసుక్కున్నాడు.

కాస్త నెమ్మదించేలోగానే ట్రాఫిక్ వేగం కూడా తగ్గింది. పక్క లైన్ మరీ నెమ్మదిగా పోతూంది. ముందున్న పికప్‌కీ దాని ముందున్న కారుకీ మధ్య దూరం పెరుగుతోంది. వాసులో అసహనం కూడా.

'వీడు పోడు, నన్ను పోనివ్వడు. స్పీడ్ లిమిట్ దాటకూడదని రూలు పెట్టు కున్నట్టున్నాడు' మళ్ళీ తిట్టుకున్నాడు. పికప్ వెనుక అద్దం మీద కాల్విన్ వుచ్చ పోస్తున్నాడు ఫోర్డ్ లోగో మీద.

ముందు వరుసగా ఎర్రగా బ్రేక్ లైట్లు. సాఫీగా సాగిపోతున్న ట్రాఫిక్ చటుక్కున ఆగిపోయింది. 'ఇక ఇది కదలదు.'

స్టాక్ మార్కెట్ గుర్తొచ్చింది అలవాటుగానే. ఇది కూడా పైకి కదలదు. అప్పుడే సొమ్ము చేసుకుని ఉంటే... ఇప్పుడనుకుని ఏం లాభం? తల్చుకుంటే తేరుకోలేని డిప్రెషన్...

సెల్ మోగింది. ప్రసాద్... రోజులు బాగుండేప్పుడు బిజినెస్‌లో ఒకరికొకరు సాయం చేసుకునేవాళ్ళు. పైకి కనపడని పోటీ కూడా.

"హలో ప్రసాద్! ఏమిటి ఎట్లా ఉంది బిజినెస్?"

"కొత్తేముంది? మొన్ననే ఇంకో నలుగుర్ని ఫ్లైటెక్కించాం! పెద్ద పెద్ద కంపెనీలు కూడా బీదరుపులు అరుస్తున్నాయి కదా? అక్కడెట్లా ఉంది?"

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=611**